మేడిగడ్డ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

రేపు మేడిగడ్డకు సీఎం రేవంత్

- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పరిశీలన
- ఏర్పాట్లను పర్యవేక్షించిన భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

కాళేశ్వరం, ఫిబ్రవరి 11 : కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రానున్నారు. ఇటీవల మేడిగడ్డ బరాజ్ పిల్లర్ కుంగిన ఘటనపై రాష్ట్ర మంత్రులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. అలాగే విజిలెన్స్ అధికారుల బృందం సైతం ప్రాజెక్టును పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారుల నుంచి పూర్తి నివేదికలు తీసుకొని ప్రభుత్వానికి సమర్పించింది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించేందుకు వస్తున్నారు. సీఎంవో ఆదేశాలతో భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం మేడిగడ్డ బరాజ్‌కు చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రాజెక్ట్ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం రోడ్డు మార్గం ద్వారా మేడిగడ్డకు చేరుకున్నాక వాహనాల పార్కింగ్, ప్రాజెక్ట్ సందర్శించే ప్రాంతాలు, బందోబస్తు తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం సీఎం ఏయే ప్రాంతాలను సందర్శించాలనే దానిపై అధికారులకు సూచనలిచ్చారు. ఆయన వెంట ఎస్పీ కిరణ్ ఖరే, డీపీవో ఆశాలత, ఈఈ తిరుపతిరావు తదితరులున్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

పేదలందరికీ సంక్షేమ పథకాలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- రూ.4.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గణపురం, ఫిబ్రవరి 11 : పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లిలో మేకల మండి చుట్టూ కాంపౌండ్‌వాల్, బస్వరాజ్‌పల్లి, పరుశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ధర్మారావుపేట, గాంధీనగర్, బుర్రకాయలగూడెం, నగరంపల్లి, వీరయ్యపల్లి, రంగరావుపల్లి, అప్పయ్యపల్లి, గణపురం మండల కేంద్రంలో రూ.4.25 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, త్వరలోనే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, నాయబ్ తహసీల్దార్ వినయ్‌కుమార్, పీఆర్ ఏఈ నరేశ్, సొసైటీ చైర్మన్లు గండ్ర సత్యనారాయణరెడ్డి, కన్నెబోయిన కుమార్‌యాదవ్, వైస్ చైర్మన్ కావటి రవీందర్, ఎంపీటీసీలు సుధర్మ మలహల్‌రావు, భవిత సుధాకర్, సభ్యులు చోటేమియా, మంద అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED
jobs Apply Now!
WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వంతెన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన

ఏటూరునాగారం, ఫిబ్రవరి 11: మండలంలోని ఎలిశెట్టిపల్లి రోడ్డు మార్గంలో హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క ఆదివారం శంకుస్థాపన చేశారు. రోడ్డు, వంతెన నిర్మాణానికి రూ. 4.05 కోట్లు మంజూరు కావడంతో వాటికి సంబంధించిన పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్లు శ్రీజ, డీ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో అంకిత్, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామ చందు, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఐటీడీఏ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, గుడ్ల దేవేందర్, అయూబ్, అఫ్సర్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం : హైలెవల్ వంతెన పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో సూర్య చోటేకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర చాంపియన్ షిప్ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్ కోసం ఐటీడీఏ తరపున సహకారం ఉంటుందన్నారు. విజేతలకు కప్, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో కరాటే అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఊరుగొండ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు పాయం సురేశ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి సమ్మయ్య పాల్గొన్నారు.

మంత్రి, అధికారులకు ఆహ్వానపత్రిక అందజేత

ములుగు రూరల్ : ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లికి ఈ నెల 14న నిర్వహించే ఎదురు పిల్ల పండుగ ఆహ్వాన పత్రికను ఆదివారం ములుగులో మంత్రి సీతక్క, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో అంకిత్‌కు పూజారులు అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు, గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్ మాట్లాడుతూ ఎదురు పిల్ల పండుగకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. పూజారులు కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమ భవనానికి శంకుస్థాపన

వెంకటాపూర్ : మండలంలోని పాలంపేటలో ఆదివారం వృద్ధాశ్రమ భవనానికి మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 90 లక్షలతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఎంపీపీ రజితా సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్ర మదేవీ అశోక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, తహసీల్దార్ శివకుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, పూజారి పురుషోత్తమాచార్యులు, నాయకులు మల్లాడి రాంరెడ్డి, భగవాన్‌రెడ్డి, మిల్కూరి ఐలయ్య పాల్గొన్నారు.

రామప్పలో సండే సందడి

సందర్శించిన స్కాట్లాండ్ దేశస్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 11: మండలంలోని పాలంపేటలో రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 10 వేల మంది పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

రామప్పలో విదేశీయులు

సందర్శించిన స్కాట్లాండ్ దేశస్తులు

ఆదివారం స్కాట్లాండ్ దేశానికి చెందిన కామెరిన్ దంపతులు సందర్శించారు. ఆలయంలో పూజలు చేశారు. ఆలయ ప్రాముఖ్యతను గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు.

భక్తులకు ఆశీర్వచనం చేస్తున్న పూజారి

మల్లూరులో భక్తుల సందడి

మంగపేట, ఫిబ్రవరి11 : మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో ఒకరికి గాయాలు

తాడ్వాయి, ఫిబ్రవరి11 : మేడారంలో జంపన్న వాగు వద్ద ఇరువర్గాలు గొడవ పడడంతో ఒకరికి గాయాలయ్యాయి. కరీంనగర్ జిల్లా గున్నెపల్లి గ్రామానికి చెందిన రామగిరి నాగరాజు బంధువులతో కలిసి మేడారానికి వచ్చారు. భోజనాలు చేస్తుండగా చిన్న వాగ్వాదం చోటు చేసుకున్నది. అతడి బాబాయ్ కట్టెతో బెదిరించే క్రమంలో నాగరాజు కిందకు వంగడంతో కర్ర తలకు తాకి గాయమైనట్లు సమాచారం. నాగరాజును చికిత్స కోసం 108లో టీటీడీ కల్యాణ మండపం దవాఖానకు తరలించగా వైద్యులు చికిత్స అందించారు.

మృతుడి కుటుంబానికి జడ్పీ చైర్ పర్సన్ పరామర్శ

కనకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 11 : బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు గుర్రం కనకయ్య కుటుంబాన్ని ఆదివారం జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, ఆదివారం కనకయ్య చిత్రపటం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, కుమ్మరి చంద్రబాబు, కోనేరు నగేశ్, కాళ్ల రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, వావిలాల శ్రీరాములు, బట్టు రమేశ్, ఈసం రామ్మూర్తి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల బదిలీ

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎనిమిది మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. కె అనిల్ కుమార్ హనుమకొండ జిల్లాకు, పి ఆంజనేయులు వరంగల్ జిల్లాకు, ఎల్ అరుంధతి, ఎం శంకర్, జీ నర్సింహమూర్తి, వీ కృష్ణవేణి ఆదిలాబాద్‌కు, ఏ రవీంద్రనాథ్, జీ సురేందర్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. అలాగే భూపాలపల్లి జిల్లాకు హనుమకొండ నుంచి ఎల్ భాస్కర్, కరీంనగర్ నుంచి టీ జయశ్రీ, మహబూబ్‌నగర్ నుంచి కే స్వరూప, ములుగు నుంచి ఎండీ ఇక్బాల్ హుస్సేన్, అడ్డూరి బాబు, మహబూబాబాద్ నుంచి కే శ్యాంసుందర్, కే వెంకటేశ్వర్లు, వరంగల్ జడ్పీ కార్యాలయం నుంచి ఎం వెంకటేశ్వర్‌రావును కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ములుగులో..

ములుగు (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో పనిచేస్తున్న ఆరుగురు ఎంపీడీఓలను ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ, ఇతర జిల్లాల్లో పని చేస్తున్న ఏడుగురు ఎంపీడీఓలను ములుగు జిల్లాకు కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు వెలువరించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మూడేళ్ల పాటు ఒకే జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఎంపీడీఓలను బదిలీ చేశారు. కన్నాయిగూడెం, వెంకటాపూర్ ఎంపీడీఓలు ఏ ఫణిచంద్ర, సీహెచ్ శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లాకు బదిలీ చేశారు. గోవిందరావుపేట ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్‌ను హనుమకొండ జిల్లాకు, తాడ్వాయి ఎంపీడీఓ ఎం సత్యాంజనేయప్రసాద్‌ను యాదాద్రి భువనగిరి జిల్లాకు, ములుగు, వెంకటాపురం(నూగూరు) ఎంపీడీఓలు ఎక్బాల్, ఏ బాబును జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేశారు. అలాగే వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న టీ రాజ్యలక్ష్మి, జీ కృష్ణప్రసాద్, హనుమకొండ జడ్పీలో పనిచేస్తున్న జీ రాజేంద్రప్రసాద్, పీ సుమనవాణి, జీ అనిత, హనుమకొండ ఎంపీడీఓలు జీ జవహర్‌రెడ్డి, ఆర్ రామకృష్ణను ములుగు జిల్లాకు బదిలీ చేశారు.

ఇసుక లారీల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

ములుగు రూరల్, ఫిబ్రవరి 11 : మేడారం మహాజాతర సందర్భంగా ముందస్తు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఇసుక లారీల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్ అన్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు విఫలమవుతున్నారన్నారు. ములుగు, మల్లంపల్లి మధ్యలో ఎన్‌హెచ్ విస్తరణ పనులు జరుగుతుండగా ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నదన్నారు. దీంతో పోలీసులు వాహనాలను మళ్లించడంతో భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇసుక లారీలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా సమన్వయకర్త గోల్కొండ భిక్షపతి తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశానికి 2,294 మంది విద్యార్థుల కోసం జిల్లాలోని చిట్యాల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ఆదర్శ, మొగుళ్లపల్లి మహాత్మా జ్యోతిబా పూలే, గణపురం, గంగారం ఆదర్శ, కాటారం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల, బాలుర పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కాగా, 2,071 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 223 మంది గైర్హాజరైనట్లు భిక్షపతి తెలిపారు.

గణపురం : పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఐదో తరగతి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు రావడంతో సందడి నెలకొంది. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఉమాదేవి తెలిపారు.

పరీక్షకు తీసుకొచ్చి.. గుండె పోటుతో మృతి

కాటారం (మల్హార్) : గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు విద్యార్థులను తీసుకొచ్చిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన కాటారం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ (35) గురుకుల ప్రవేశ పరీక్ష కోసం కాటారం తీసుకొచ్చాడు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి వెళ్లిన కొద్దిసేపటికి ఒక్కసారిగా కుప్పకూలడంతో అక్కడున్న వారు 108కు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న సిబ్బంది భూపాలపల్లికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

మేడారం.. జనసంద్రం

మేడారం మహాజాతర సమీపిస్తుండడంతో ఆదివారం ముందస్తు మొక్కులకు భక్తులు పోటెత్తారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు పోటీపడ్డారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో దర్శనానికి క్యూ లైన్లలో అనుమతించారు. –తాడ్వాయి, ఫిబ్రవరి 11

రాయకొమురు చేను వద్ద దొంగతనం అనంతరం మిగిలిన మిరపకాయలు

కళ్లంలో ఆరబోసిన ఏడు క్వింటాళ్ల మిర్చి చోరీ

చిట్యాల, ఫిబ్రవరి 11 : ఏడాది కష్టానికి రెండు రోజుల్లో ప్రతిఫలం పొందనున్న రైతుల ఆశలను ఒక రాత్రిలో దొంగలు ఆవిరి చేశారు. కళ్లంలో ఆరబోసిన దాదాపు ఏడు క్వింటాళ్ల మిర్చిని చోరీ చేశారు. బాధిత రైతుల కథనం మేరకు మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన బూర్గుల రాయకొమురు, బోయిని సమ్మయ్య గ్రామ శివారులోని తమ పంట చేనుల వద్ద ఏర్పాటు చేసిన కళ్లంలో మిర్చిని ఆరబోశారు. అమ్మకానికి సిద్ధం కావడంతో శనివారం సాయంత్రం కుప్ప చేసి ఇంటికి వెళ్లారు. తెల్లవారుజామున కళ్లం వద్దకు వచ్చి చూడగా మిర్చిని దొంగలు ఎత్తుకెళ్లారు. రాయకొమురుకు చెందిన 5 క్వింటాళ్లు, సమ్మయ్యకు చెందిన 2 క్వింటాళ్ల మిర్చి చోరీకి గురికాగా, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ అన్నారు. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించినందుకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ. 21, 389 కోట్లు ((7.8 శాతం) మాత్రమే కేటాయించిందన్నారు. అలాగే తమ మేనిఫెస్టోలో మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని చెప్పి కేవలం రూ. 500 కోట్లు కేటాయించిందన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్, వంశీ పాల్గొన్నారు.

ములుగులో..

ములుగు రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో విద్యా శాఖకు తక్కువ నిధులు కేటాయించిన సందర్భంగా ములుగులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజ, శివకుమార్, సిద్ధార్థ, సూర్య, రమేశ్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 11 : ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఇందులో ప్రావీణ్యం పొందాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రఘు సూచించారు.

పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో రఘు

ఆదివారం భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొల్లోజు దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులు ప్రతిరోజూ కనీసం గంటసేపు సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారన్నారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్లల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదపడతాయని రఘు అన్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పోలవేని మహేందర్, సభ్యులు వెంకటేశ్, దేవేందర్, మోహన్, చందు, రాజ్‌కుమార్, రాజశేఖర్, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తున్న 9 మందిపై కేసు

కృష్ణకాలనీ, ఫిబవరి 11 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి జంగేడులో కోడిపందేలు నిర్వహిస్తున్న తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భూపాలపల్లి ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం మేరకు సీఐ నరేశ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా జంగేడులో శివారులో కొంత మంది వ్యక్తులు గుమిగూడి ఉండడంతో అక్కడకు వెళ్లి చూడగా తొమ్మది మంది రెండు కోళ్లతో పందేలు నిర్వహిస్తున్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని గంజి రవి, పెండ్యాల కుమారస్వామి, తరిమెళ్ల ఏసు, గంజి శ్రీను, వనపర్తి ప్రసాద్, కొమ్ము ప్రకాశం, తిప్ప రవికుమార్, బలుసుపాటి మహేశ్, తరిమెళ్ల శ్యామ్సన్‌లుగా గుర్తించారు. వీరి నుంచి 8 మోటర్ సైకిళ్లు, 7 మొబైల్ ఫోన్లు, రూ.39,970 నగదు స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సీపీఐతోనే కారల్‌మార్క్స్ కాలనీ ఏర్పాటు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 11 : సీపీఐ పోరాటంతోనే కారల్‌మార్క్స్ కాలనీ ఏర్పడిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని 24, 25 వార్డు కమిటీల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీశ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే ముందు పేదలందరికీ తెల్లరేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. పేదలకిచ్చి హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. కారల్‌మార్క్స్ కాలనీలోని ఇండ్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పట్టాలిప్పించాలన్నారు. కార్యక్రమంలో సోత్కు ప్రవీణ్ కుమార్, మోటపలుకుల రమేశ్, కొరిమి సుగుణ, శ్రీనివాస్, శ్రీకాంత్, పోశం, వెంకటేశ్వర్లు, సింహాద్రి, రవీందర్, అనిత, సంధ్య, రజిత, సమత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్

పెద్ద బోటులో షికారు చేస్తున్న పర్యాటకులు

● లక్నవరానికి పోటెత్తిన పర్యాటకులు

మండలంలోని లక్నవరంలో పర్యాటకులు సందడి చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతోపాటు తిరుగు ప్రయాణం అయిన మేడారం భక్తులు లక్నవరంను సందర్శించారు. వేలాడే వంతెనల మీదుగా బోటింగ్ పాయింట్‌కు చేరుకొని సరస్సులో బోటు షికారు చేశారు. పర్యాటకుల రాక సందర్భంగా లక్నవరం సందడిగా మారింది. - గోవిందరావుపేట,